క్లుప్తంగా

ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి



విద్యార్థినుల నృత్యం

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని ఎచ్చెర్లలోని శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌వీ రమణమూర్తి నాయుడు అన్నారు. కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం ఇంజినీరింగ్ విద్యార్థులు ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సాంకేతికంగా వస్తున్న మార్పులను విద్యార్థులు గమనించాలన్నారు. పారిశ్రామిక అవసరాలు గుర్తించి, నైపుణ్యాలు సాధించాలన్నారు. ప్రస్తుతం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని వివరించారు. ఇంజినీరింగ్ విద్యలో పరిశోధన, నూతన ఆవిష్కరణలే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వేడుక కన్వీనర్ డాక్టర్ ఆర్.సూర్యనారాయణ, సహాయ కన్వీనర్ వీకే చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభం



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల: మండలంలోని పాతపొన్నాడ గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.4 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీరోడ్డు పనులను ఎంపీపీ మొదలవలస చిరంజీవి శుక్రవారం ప్రారంభించారు. మండల పరిషత్ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పిస్తున్నామన్నారు. పనుల్లో నాణ్యతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క కృష్ణమూర్తి, బొడ్డేపల్లి సుధాకర్, బగ్గు రాజారావు, నేతింటి నీలమప్పడు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతి కోసం ప్రార్థనలు



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

శ్రీకాకుళం కల్చరల్: ప్రపంచశాంతిని కోరుతూ స్థానిక ప్రకాష్‌నగర్ కాలనీలోని హజరత్ బంగే షా బాబా దర్గాలో ముస్లింలు శుక్రవారం ప్రార్థనలు చేశారు. గతకొన్ని రోజులుగా రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయిల్, పాలస్తీనా మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా వేలాది మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మసీదు ఈమామ్ హాఫీజ్ సుల్తాన్ అన్నారు. అన్ని దేశాల మధ్య శాంతి వాతావరణం నెలకొనాలని కోరుకుంటూ దరుద్ షరీఫ్ పఠనం ప్రత్యేక ప్రార్థనలు చేశామన్నారు. కార్యక్రమంలో బంగేషా బాబా దర్గా ముతవల్లి, హుస్సేని మసీద్ అధ్యక్షులు ఎంఏ రఫీ, జమాత్ సోదరులు పాల్గొన్నారు.

పిట్టపాలెం రోడ్డుకు మహర్దశ



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రణస్థలం, లావేరు మండలాలకు అనుసంధానంగా ఉన్న మట్టి రోడ్డుకు తొలుత గ్రావెల్ రోడ్డు వేస్తున్నామని, అతి త్వరలో సీసీ రోడ్డు వేయడం జరుగుతుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. పైడిభీమవరం అరబిందో ఫార్మా సౌజన్యంతో వేస్తున్న గ్రావెల్ రోడ్డుకు రణస్థలం చెరువు కొమ్ము వద్ద ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా సంక్షేమంతోపాటు అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. నిలకడలేని దత్తపుత్రుడు, జనసేన, టీడీపీ కార్యకర్తల మాటలకు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. వైఎస్సార్‌సీపీకి ప్రజల్లో విశేష అధరణ లభిస్తోందన్నారు. రణస్థలం నుంచి పిట్టపాలెం మీదుగా లావేరు మండలంలోని నాగంపాలెం గ్రామం వరకు వెళ్తున్న మట్టి రోడ్డుకు రూ.8 లక్షల వ్యయంతో గ్రావెల్ రోడ్డు, అనంతరం సీసీ రోడ్డు వేస్తుండటం మూడు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 30 ఏళ్లకు పైగా ఉన్న ఇబ్బందులకు మోక్షం కలగడంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రణస్థలం జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, రణస్థలం మాజీ సర్పంచ్ పిన్నింటి లక్ష్మునాయుడు, నాయకులు మహంతి జోగినాయుడు, పసుపురెడ్డి సురేష్, కిల్లారి సన్యాసినాయుడు, గొర్లె కోటి తదితరులు పాల్గొన్నారు.

నీలమ్మతల్లికి చామంతులతో అలంకరణ

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక పెద్దబజారాటం వీధిలోని నీలమ్మతల్లికి దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని చామంతులతో శుక్రవారం అలంకరించారు. అలాగే కలెక్టరేట్ సమీపం బాదుర్లపేటలోని గౌరీపరమేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.



గోవిందనగర్ కాలనీలో చిన్నారులచే సామూహిక పూజలు



మొండేటివిధిలో సామూహిక హరిద్రార్చనలు

తల్లీ నిన్ను దలంచి..

శ్రీకాకుళం కల్చరల్: శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని శుక్రవారం సరస్వతీదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా పిల్లలతో అక్షరాభ్యాసాలు చేపించారు. శ్రీకాకుళం నగరంలోని పి.ఎ న్.కాలనీలోని వరసిద్ధి వినాయక పంచాయతన దేవాలయంలో బాసర సరస్వతీదేవి అమ్మవారి సమక్షంలో 262 మంది చిన్నారులతో అర్చకులు అక్షరాభ్యాసాన్ని చేయించారు. నూతనంగా ప్రవేశ పెట్టి తులాభార సేవలో చిన్నారులను తులాభారం చేసి వారి స్థోమత మేరకు శనగలు, నాణేలు, తదితరమైన వస్తులను అమ్మవారికి సమర్పించారు. ఆలయ ధర్మకర్త పి.జగన్మోహనరావు ఆధ్వర్యంలో భక్తులచే పూజలు చేయించారు. రెడ్డికవీధిలోని అమ్మవారి ఆలయం అర్చకులు బంకుపల్లి సత్యన్నారాయణశర్మ నేతృత్వంలో సామూహిక అక్షరాభ్యాసాలు జరిగాయి. చిన్నారులకు పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. గుడివీధిలోని ఉమారుద్రకోటేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారి ఎదురుగా చిన్నారులకు పుస్తకాల పూజలు, సరస్వతీ హోమాలు జరిగాయి. అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి, చంద్రశేఖరశర్మల ఆధ్వర్యంలో 300 మంది చిన్నారులకు పూజలు చేయించారు. ఇలీసుపురం వద్దగల వరసిద్ధి వినాయక పంచాయతన దేవాలయంలో సామూహిక పుస్తక పూజలు, మొండేటివీధిలోని షిర్డీసాయి సేవా సంఘం ఆధ్వర్యంలో లలితాదేవికి హరిద్రార్చనలు జరిగాయి. తమ్మినాయుడు పేటలోని అసిరితల్లి సహిత లలితాత్రిపుర సుందరీదేవి ఆలయంలో మూల నక్షత్రం సందర్భంగా సామూహిక పూజల్లో చిన్నారులు పాల్గొన్నారు. నక్కవీధిలోని ఉమాజఠలేశ్వరస్వామి దేవాలయంలో కూడా సరస్వతీదేవి పూజలు జరిగాయి.



తమ్మినాయుడుపేటలో లలితాత్రిపుర సుందరి అమ్మవారి పూజలు చేస్తున్న చిన్నారులు



సరస్వతీమాతగా చిన్నారి అలంకరణ

విజయం కోసం నిబద్ధతతో పనిచేయండి



మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

• మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశం గర్వించదగ్గ పాలన అందిస్తున్నారని రెవెన్యూ శాఖమంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఆయనకు అండగా ఉంటూ.. ప్రతి ఒక్కరం వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం నిబద్ధతతో పనిచేయాలని గృహసారథులు, వలంటీర్లకు దిశానిర్దేశం చేశారు. అవినీతికి ఆస్కారం లేకుండా.. పేదరికమే ప్రమాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వానికి అండగా నిలబడకుంటే భవిష్యత్‌లో ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. శ్రీకాకుళం నగరంలోని సన్ రైజ్ ఫంక్షన్ హాల్‌లో 'వై ఏపీ నీడ్స్ జగన్' ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నగరశాఖ క్లస్టర్-2 పరిధిలో పాలకొండ అప్పారావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బడుగు, బలహీనవర్గాలకు భరోసా ఇచ్చేందుకే జగనన్న నిరంతరం శ్రమిస్తున్నారని.. ఆయనే మళ్లీ రాష్ట్రానికి సీఎం అయితేనే న్యాయం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్ని చూసి ఓర్వలేక టీడీపీ నేతలు, ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఎన్నికలకు కార్యకర్తలతో పాటు డివిజన్ ఇన్‌చార్జిలు, నగర శాఖ బాధ్యులంతా సిద్ధం కావాలన్నారు. కార్యకర్తలంతా నాలుగున్నరేళ్లుగా నిజాయితీగా, నిబద్ధతతో పైసా కూడా తీసుకోకుండా నిస్వార్థంగా పార్టీ కోసం పనిచేస్తున్న తీరుపట్ల మంత్రి ధర్మాన హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సేవలో భాగంగా ఓ రాజకీయ పార్టీకి కార్యకర్తలు ఉండాలన్నది ఓ నియమమని.. అందుకనుగుణంగానే మీరంతా తమ నిబద్ధతను చాటుకున్నారని ప్రశంసించారు. రాజకీయమంటే ప్రజాసేవని, ఇందులో భాగంగా ఇవాళ అందరం ఒకే పార్టీ సిద్ధాంతం నమ్మి పని చేస్తున్నామన్నారు. నాలుగున్నరేళ్లుగా అదే విధంగా ఒకే సిద్ధాంతో పని చేశామన్నారు. మళ్లీ అధికారాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి దక్కేందుకు అందరం కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. గతంలో మాదిరిగానే ఒకే భావజాలంతో.. క్రియాశీలకంగా పని చేయాలన్నారు. చిత్తశుద్ధితో పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ డి.పి.దేవ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రౌతు శంకరరావు, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సాధు వైకుంఠరావు, నాయకులు చౌదరి సతీష్, అంబటి శ్రీను, పొన్నాడ రుషి, చల్ల అలివేలు, ఊన్న నాగరాజు, అందవరపు ప్రసాద్ పాల్గొన్నారు.

చేనేత, హస్తకళలను ప్రోత్సహించాలి

• రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు



క్రాఫ్ట్ బజారులో హస్తకళలను తిలకిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): చేనేత, హస్తకళలను, ఉత్పత్తిదారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని డే-నైట్ జంక్షన్ సమీపం ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా హస్తకళ ప్రదర్శనను విశాఖ ఆర్టిషియన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. దీన్ని శుక్రవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలిండియా, క్రాఫ్ట్ బజార్ పేరుతో దేశంలోని వివిధ ప్రాంతాల్లో లభ్యమయ్యే వస్తువులను ఒక చోటుకు తెచ్చి ప్రదర్శించడం, విక్రయిస్తుండటం ప్రత్యేక కళ అన్నారు. చిక్కోలు ప్రజల అభిరుచులకు తగిన రీతిలో వినియోగదారులకు సరసమైన ధరలకు వస్తువులను అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శన రోజూ ఉదయం పది నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, సంస్థ అధ్యక్షుడు మహ్మద్ నసీమ్, కార్యదర్శి మహ్మద్ సలీమ్ పాల్గొన్నారు.

అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం



అధికారుల దృష్టికి సమస్యలు తీసుకెళ్తున్న సభ్యులు

జి.సిగడాం: గ్రామాల్లో నెలకొన్న చిన్న, చిన్న సమస్యలను పరిష్కరించాలని ఎన్నిసార్లు విన్నవించుకున్నా అధికారులకు ఏ మాత్రం చలనం లేదని పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మీసాల సత్యవతి అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ కుళాయి పనులు చేసే సమయంలో సర్పంచ్‌లకు సమాచారం ఇవ్వడంలేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. మధుపాం గ్రామంలో నాలుగేళ్ల క్రితం మంజూరు చేసిన చెత్త సంపద కేంద్రం పనులు చేపట్టేందుకు ఎందుకు మంజూరు పత్రాలు ఇవ్వడంలేదని సర్పంచ్ బగాది అప్పలనాయుడు నిలదీశారు. గతంలో జరిగిన సమావేశాల్లో విన్నవించిన సమస్యలను ఇప్పటివరకు చాలాచోట్ల పరిష్కరించలేదని పలవురు సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎంపీపీ సత్యవతి, ఎంపీడీఓ నిర్మల సమాధానం ఇస్తూ.. ప్రభుత్వం పక్కా భవనాలు మంజూరు చేసిందన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపులు చేస్తున్నామని వెల్లడించారు. వరి పంట పొట్ట దశలో ఉందని, తోటపల్లి, మడ్డువలస కాలువల ద్వారా సాగునీరు అందక రైతులంతా ఇబ్బందిపడుతున్నారని, కాలువల ద్వారా నీరు వస్తుందా, లేదా అని పలువురు సభ్యులు అధికారులను నిలదీశారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ప్రత్యేకాభాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, వైస్‌ఎంపీపీ మీసాల సాద్వీమణి, తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఏఈఈలు కె.తిరుపతిరావు, బగాది భాగ్యలక్ష్మి, ఎంఈఓ అరసాడ రవి తదితరులు పాల్గొన్నారు.

సమరయోధుల జీవిత చరిత్ర తెలుసుకోవాలి



కేంద్ర గ్రంథాలయంలో మాట్లాడుతున్న శంకరరావు

శ్రీకాకుళం అర్బన్: స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రను చిన్నారులు తప్పనిసరిగా తెలుసుకోవాలని డిప్యూటీ లైబ్రేరియన్ వి.వి.జి.ఎస్.శంకరరావు అన్నారు. దసరా సెలవుల నేపథ్యంలో స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరం ఆరో రోజైన శుక్రవారం పిల్లలచే స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రల పుస్తకాలు చదివించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది ఎస్.వి.రమణమూర్తి, పి.రామ్మోహన్, కల్యాణి, గణేష్ పాల్గొన్నారు. అలాగే బలగ హడ్కోకాలనీలోని శాఖా గ్రంథాలయంలో కూడా గ్రంథాలయాధికారి పి.ఉగ్రసేను ఆధ్వర్యంలో చిన్నారులచేత శతక పద్యాలు చదివించారు. సహాయకురాలు కె.అనిత పాల్గొన్నారు.

కుంకుమార్చనలు



సామూహిక కుంకుమ పూజల్లో మహిళలు

గార: మండల కేంద్రంలోని దుర్గాలయంలో శరన్నవరాత్రులు సందర్భంగా శుక్రవారం సామూహిక కుంకుమార్చనలు జరిగాయి. ఆలయ ధర్మకర్త మార్పు దుర్గారావు దంపతులు తొలి పూజలు చేయగా, అర్చకులు జాడ కొండబాబు ఆధ్వర్యంలో మహిళలు కుంకుమపూజలు చేశారు. అలాగే సతివాడ సత్యసాయి మందిరంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. కన్వీనర్ కిర్రు రామారావు ఆధ్వర్యంలో కుంకుమపూజలు జరిగాయి. కార్యక్రమంలో సర్పంచ్ యాళ్ల నారాయణమూర్తిస్వామి పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

గార: మత్స్యకారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. వత్సవలస పంచాయతీలోని పేర్లవానిపేట, మొగదాలపాడు తదితర గ్రామాల్లో ఎంపీపీ గొండు రఘురామ్ అధ్యక్షతన 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడంతో పాటు లబ్ధిదారులకు బ్రోచర్లను అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే మత్స్యకారులకు వేట నిషేధభృతి పెంచడంతో పాటు అవినీతి లేకుండా నేరుగా వారి ఖాతాల్లోనే నగదను జమ చేయడం జరుగుతుందన్నారు. దురదృష్టవశాత్తూ ఎవ్వరైనా మరణిస్తే బీమా కూడా తక్షణం అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామంలోనే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. పైసా అవినీతి లేకుండా..అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను చేరువ చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, సర్పంచ్ తెలుకోటి అప్పారావు, పార్టీ కన్వీనర్ పీస గోపి, రాష్ట్ర అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, జేసీఎస్ అధ్యక్షుడు కొయ్యాన నాగభూషణం, అందవరపు బాలకృష్ణ, అరవల రామకృష్ణ, యాళ్ల నారాయణమూర్తి, గుజ్జల అప్పలరాజు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న రామ్‌మనోహర్ నాయుడు

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

రణస్థలం: ఏపీకి మళ్లీ జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నవంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం అవుతుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాలుగు మండలాల పార్టీ శ్రేణులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మేలు జరిగి, అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ కావాలంటే మళ్లీ జగనన్నే సీఎం కావాలన్నారు. పేదలు, బడుగు వర్గాల ప్రజల జీవనప్రమాణాలు మెరుగుపడి సుఖసంతోషాలతో ఉన్నారంటే అది సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఘనతేనని అన్నారు. ఈ కార్యక్రమంపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌తో పార్టీ శ్రేణులు

22న ఆంజనేయ, దక్షిణామూర్తి విగ్రహాల ప్రతిష్ట

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బోడెమ్మకోవెల (జీవేశ్వరస్వామి) ఆలయ ప్రాంగణంలో అభయాంజనేయస్వామి, దక్షిణామూర్తి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఈనెల 22న జరగనుంది.

ఈ విషయాన్ని కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష..
ప్రజలకు శ్రీరామ రక్ష



జి.సిగడాం: పాలఖండ్యాంలో దివ్యాంగుడి ఆరోగ్యంపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు శ్రీరామ రక్షగా నిలుస్తోందని అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో శుక్రవారం వైద్య శిబిరాలను నిర్వహించగా.. ప్రజలు భారీగా వచ్చి సేవలను సద్వినియోగం చేసుకున్నారు. వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం సిఫార్సు చేశారు.



శ్రీకాకుళం రూరల్: గూడేం గ్రామస్తులకు మందులు అందజేస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు



ఎచ్చెర్ల: లావేరు మండలంలోని చిన్నమురపాకలో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల క్యాంపస్: అరిణాంఅక్కివలసలో రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ప్రభుత్వ భవనాల నిర్మాణం వేగవంతం చేయాలి

రణస్థలం: మండలంలోని 28 గ్రామ సచివాలయాల పరిధిలో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలు శరవేగంగా నిర్మించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో గ్రామ సచివాలయాల అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పరిస్థితులపై సమీక్షించారు. 25 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలకు ఒకటి మాత్రమే పూర్తిగా నిర్మించారు. స్లాబ్ లెవెల్‌లో పది ఉండగా.. మిగతావి వివిధ దశల్లో ఉన్నాయి. 27 రైతు భరోసా కేంద్రాలు వివిధ దశల్లో ఉన్నాయని, అలాగే 27 గ్రామ సచివాలయ భవనాలకు ఇప్పటికే 15 ప్రారంభించగా.. 12 వివిధ దశల్లో ఉన్నాయి. పెండింగ్‌లో ఉన్న భవనాలు రెండు నెలల్లో పూర్తి చేయాలని సాయికుమార్ అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్ డీఈ సీతంనాయుడు, మండల ప్రత్యేకాధికారి బి.దుర్గారావు, ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం పాల్గొన్నారు.

అట్టాడకు అభినందనల వెల్లువ

శ్రీకాకుళం కల్చరల్: ఉత్తరాంధ్ర సాహితీ శిఖరం, కథకుడు, నవల, నాటక రచయిత అట్టాడ అప్పలనాయుడు సాహితీ కీర్తి కిరీటంలో మరోకలికి తురాయి వైఎస్సార్ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు అని పలువురు అన్నారు. అప్పలనాయుడుకు అవార్డు రావడంపై పలువురు అభినందనలు తెలియజేశారు. శ్రీకాకుళ సాహితీ సభ్యులు, కథానిలయం ట్రస్టు సభ్యులు దాసరి రామచంద్రరావు, చింతాడ తిరుమలరావు, కలమట దాసుబాబు, కె.వి.ఎస్ ప్రసాద్, అరసం అధ్యక్షుడు నల్లి ధర్మారావు అట్టాడకు శుక్రవారం అభినందనలు తెలియజేశారు.

తప్పెటగుళ్ల కళనుగుర్తించారు

ఒక నిజమైన కళాకారుడుని, కళను గుర్తించారు అని జానపద కళాకారుల సంఘం సభ్యులు సత్తిరాజు అన్నారు. రాష్ట్రస్థాయిలో ఎస్ఎం పురం తప్పెటగుళ్ల కళాకారులను గౌరవించినట్లైంది అన్నారు. అంతరించి పోతున్న కళకు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేయూతనిచ్చిందన్నారు. ఈ కళ నేర్చుకునే వారికి స్ఫూర్తిగా ఈ అవార్డు నిలుస్తోందన్నారు. శ్రీకాకుళ రంగస్థల కళాకారుల సమాఖ్య సభ్యులు ఎల్.రామలింగస్వామి, పన్నాల నర్సింహమూర్తి, చిట్టి వేంకటరావు, రామచంద్రదేవ్, జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు కలగ గణేష్ యాదవ్‌లు అవార్డు గ్రహీత సన్యాసిని అభినందించారు.